
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
GHMC hmda Growing Global TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assessments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 02-10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్





# స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు

**నల్లగొండ జిల్లాలో ఎంపీపీ, జడ్పీటీసీ రిజర్వేషన్లు ఖరారు చేసిన ఎన్నికల యంత్రాంగం**

**42శాతం బీసీలు, 18శాతం ఎస్సీలు, 9శాతం ఎస్టీలకు కేటాయింపు**

**ఆయా వర్గాల్లో 50శాతం రిజర్వేషన్లు మహిళలకు రిజర్వ్**



**నల్లగొండ, (క్రైమ్ మిర్రర్):** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కోర్టు విధించిన గడువు దగ్గర పడుతుండటంతో బీసీ రిజర్వేషన్లపై తర్జన భర్జన చేసిన రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్-9తో రిజర్వేషన్లు ఖరారు చేసి ప్రకటించారు. జిల్లాలో మొత్తం 33 మండలాలు ఉండగా వాటిల్లో జడ్పీ స్థానాలు జనరల్-4 కాగా జనరల్ మహిళ 4, బీసీ జనరల్-7, బీసీ మహిళ-7, ఎస్సీ జనరల్-3, ఎస్సీ మహిళ-3 స్థానాలకు రిజర్వ్ కాగా ఎస్టీ జనరల్-3, ఎస్టీ మహిళకు రెండు స్థానాలు రిజర్వ్ చేశారు. వీటిల్లో 16స్థానాలు మహిళలకు రిజర్వ్ చేయగా 17స్థానాలు ఆయా స్థానాల్లోని జనరల్ స్థానాలకు రిజర్వ్ చేశారు. ఇక ఎంపీపీల విషయానికి వస్తే .జనరల్

మిగతా 2లో



8లో

## ఇప్పాయపల్లిలో ఘనంగా సామూహిక కుంకుమార్చన

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ఇప్పాయిపల్లి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం కనకదుర్గ అమ్మవారి కి కుంకుమార్చన కార్యక్రమం హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

## హైదరాబాద్‌లో రోడ్డుపై పడ్డ మద్యం సీసాలు..

- రామంతపూర్ స్ట్రీట్ 8లో లిక్కర్ డీసీఎం షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు
- కరెంట్ వైర్లు నేలకింద ఉండటంతో ప్రమాదం
- ఫైర్ ఇంజిన్ సహాయంతో మంటలు అదుపులోకి తీసుకున్న ఫైర్ సిబ్బంది
- రోడ్డు మీద పడ్డ మద్యం సీసాలను స్థానికులు సేకరించారు

8లో

# పంతూ నాయక్ కృషి ఫలితమే మైసిగండి దేవాలయ అభివృద్ధి

**సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన మైసిగండి మైసమ్మ దేవత శివాలయ, రామాలయ దేవస్థానముల అభివృద్ధి దివంగత రామావత్ పంతూనాయక్ కృషి వల్లనే సాధ్యమైందని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా బుధవారం రోజు స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. శ్రీ మహిషాసుర మర్దని దేవి రూపంలో అమ్మవారిని దర్శనం చేసుకునే భాగ్యం కలగడం అదృష్టమని తెలిపారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 11 రోజుల పాటు విశేష పూజా కార్యక్రమాలు, నిత్య చండీ హోమము భక్తులకు ప్రత్యేక భక్తి భావాన్ని పెంపొందిస్తున్నాయని అన్నారు. నిత్య చండీ హోమం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మైసిగండి దేవాలయాల ఫౌండర్ ట్రస్టీ, వ్యవస్థాపకులు దివంగత రామావత్ పంతు నాయక్ కృషి ఫలితమే మైసిగండి దేవాలయాల అభివృద్ధి అని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుచూపుతో ఆయన ఏర్పాటు చేసిన నిర్మాణాలు, మౌలిక వసతులు సత్ఫలితాలను ఇస్తున్నాయని తెలిపారు. మైసిగండి మైసమ్మ దేవాలయానికి తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక గుర్తింపు పంతూ నాయక్ పట్టుదల వల్లనే సాధ్యమైందని అన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో కుటుంబ సభ్యులు జ్యోతి, అరుణ్ కుమార్ దంపతులు, జాతీయ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ దంపతులు, మాజీ సర్పంచ్ రాములు నాయక్, మూడ అశోక్, పూజారులు, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గువ్వలగూడెం తెలుగుదేశం పార్టీ కార్యాలయం మాదే నియోజకవర్గ భాద్యులు కొండబాల కరుణాకర్

**నేలకొండపల్లి మండల కేంద్రంలో పత్రికా విలేఖరుల సమావేశం లో మాట్లాడిన నాయకులు**

**మాజీ శాసన సభ్యులు గారి వ్యాఖ్యలను ఖండించిన తెలుగుదేశం నాయకులు**



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** గువ్వలగూడెం గ్రామంలో గత కొంతకాలం గా తెలుగుదేశం పార్టీ కార్యాలయం కబ్జా చేసిన ఆ గ్రామ %దీ=చా% కార్యకర్త జైలులో వున్నాడు ఆ విషయం పై మాజీ శాసన సభ్యులు గారు పత్రికా విలేఖరుల సమావేశంలో జానకిరామయ్య పై అక్రమ కేసు భనాయించారు అనటాన్ని వారు తీవ్రంగా ఖండించారు తెలుగుదేశం పార్టీ ఇప్పుడు లేదని అనటాన్ని తీవ్రంగా తప్పు పట్టారు మా పార్టీ స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు పెట్టిన ముహూర్తం బలం గట్టిది అని సూర్య చంద్రులు వున్నంత వరకు మా పార్టీ వుంటుందని దానిని ఎవరు తుడిచి పెట్టలేరని అని అన్నారు , మా అధినేత నారా చంద్రబాబు నాయుడు మా యువ నాయకుడు నారా లోకేష్ బాబు నాయకత్వం లో మా బలం ఏమిటో చూస్తున్నారు. గువ్వలగూడెం గ్రామంలో 2010 లో అప్పటి మా పార్టీ పార్లమెంట్ సభ్యులు శంకుస్థాపన చేసారని గుర్తు చేసారు ఆ గ్రామంలోని కార్యకర్త లు నాయకులు కలసి పార్టీ నిర్మాణం కోసం వంగూరి వీరస్వామి అనే వారి స్థలాన్ని కొనుగోలు చేసారని దానికి సంబందించిన అగ్రిమెంట్ స్టాంప్ కాగితంలో ఆ గ్రామ తెలుగుదేశం నాయకులు ముప్పాళ్ల వెంకటేశ్వర్లు, వేములపల్లి వెంకట నర్సయ్య పేరు మీద అగ్రిమెంట్ చేసారని అది జానకిరామయ్య దెగ్గర ఆ డాక్యుమెంట్ వున్నదని వారన్నారు తరువాత జానకి రామయ్య స్థానిక పార్టీలో చేరి మా పార్టీ ఆఫీసుని కబ్జా చేసారని అధికార బలంతో మాకార్యకర్తలను ఆఫీసుకి రాకుండా అక్రమ కేసులు భనాయించి వేధించారని వారు ఆవేదన వ్యక్తం చేసారు, 2023, 24, 25 లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అక్కడ జెండా ఎగుర వేయటం తదితర కార్యక్రమాలు చేస్తున్నప్పుడు మరి ఆయనదే అయితే ఆయనకు ఆ స్థలం మీద హక్కు వుంటే జానకిరామయ్య వచ్చి అడ్డు కోవచ్చుకదా అని వారు ప్రశ్నించారు ఆ స్థల డాక్యుమెంట్ తదితర కాగితాలు కావాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసాము అని అప్పుడు పోలీసు వారి విచారణ లో కబ్జాకు గురి అయింది అని తేలినాక ఆయనపై కేసు నమోదు అయిందని వారన్నారు అధికారంలో వున్నప్పుడు మాజీ శాసన సభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి గారిని కూడ కలసి వారి దృష్టికి తీసుక వెళ్లామని అక్కడ రాజకీయ పరిస్థితులు తదితర కారణాలతో స్థానిక మాజీ నాయకుల వొత్తిడితో వారు మాకు తేల్చి చెప్పలేదని ముమ్మాటికి తెలుగుదేశం పార్టీ కార్యాలయం మాదే అని వారన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు అరెకట్ల కొండలరావు , నల్లమాస మల్లయ్య , రూరల్ మండల నాయకులు కొప్పులనాగేశ్వరరావు, తీగావెంకటేశ్వర్లు , కోలేటి మస్తాన్ రావు , తెలుగుయువత నాయకులు మల్లెంపాటి లహరిన్, గోగినేని సీతారాంబాబు, మద్దినేని మహేష్ ,నూకా హనుమంతరావు , తలశీల ఈశ్వరరావు , గోగినేని ఉపేందర్ రావు వీసం శ్రీనివాస్ , ఎర్రా రవి , గుండు వెంకటేశ్వర్లు, మీగడ వెంకటేశ్వర్లు తాటికొండ నాగేశ్వరరావు , ఎలుగూరి వీరబాబు నెల్లూరి గోపి , నెల్లూరి రామారావు ,తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

స్దానాలు-4రిజర్వ్ చేయగా జనరల్ మహిళకు-4, బీసీ జనరల్-7, బీసీ మహిళ-7, ఎస్సీ జనరల్-3, ఎస్సీ మహిళ-3స్దానాలకు రిజర్వ్ చేసిన అదికారులు ఎస్టీ జనరల్‌కు-4, ఎస్టీ మహిళకు ఒక స్దానం రిజర్వ్ చేశారు. మొత్తం ఎంపీపీల్లో 15స్దానాలు మహిళలకు, 18స్దానాలు జనరల్ స్దానాలకు రిజర్వ్ చేశారు. అయితే ప్రభుత్వం రిజర్వేషన్లు సైతం పూర్తి చేయటంతో ఎన్నికల సంఘం నేడో రేపో నోటిఫికేషన్ విడుదల చేయనుంది. అదే విదంగా జిల్లాలోని ఆయా మండలాల పరిదిలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లకు సంబందించిన రిజర్వేషన్లు సైతం పంచాయితీరాజ్ యంత్రాంగం విడుదల చేసింది.

# నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు పాలేర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు గారి ఆధ్వర్యంలో గరిక ఎల్లయ్య తో పాటు 20 కుటుంబాలు 1.10.2025 న కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నెల్లూరి భద్రయ్య తమ్మినేని నవీన్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ మామిడి వెంకన్న గ్రామ శాఖ అధ్యక్షులు ముంద్రా నాగప్రసాద్ నాచేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు రేగళ్ల రవి నాచేపల్లి సొసైటీ మాజీ అధ్యక్షులు పచ్చ తిరుపతయ్య మాజీ ఎంపీటీసీ మక్తాల రామకృష్ణ సీనియర్ నాయకులు రాయల రాజేందర్ చెరుకూరి వీరయ్య మందడి వెంకటేశ్వర్లు(చిన్నోడు) కొల్లు లక్ష్మయ్య %%.సైదయ్య కొల్లు గార్లపాటి లక్ష్మీనారాయణ గణపారపు నరసింహారావు గట్టిగుండ్ల వెంకటేశ్వర్లు, వెంకన్న ధరావత్ లచ్చిరాం నాగేశ్వరరావు నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యాతాకుల శ్రీనాథ్ కిసాన్ కాంగ్రెస్ నాయకులు చిలకల లింగయ్య పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గట్టిగుండ్ల విజయ్ రాయబారపు అశోక్ బండి వెంకటేష్, గోపి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# కల్వకుర్తిలో కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- మహిషాసుర మర్దిని రూపంలో అమ్మవారి దర్శనం
- అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. బుధవారం మహిషాసుర మర్దిని రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సుప్రభాత సేవ అభిషేకాలు దంపతలచే కుంకుమార్చన, భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం, చండీ మహా హోమం నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి లు తెలిపారు. బుధవారం అమ్మవారిని జిల్లా పౌరసరఫరాల అధికారులు (డిఎస్ ఓ) నర్సింగ్ రావు, డిఎం రాజేందర్, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జూలూరి రమేష్ బాబు, గందె రవి, ఉత్సవ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులకు శాలువా మెమెంటో తో సన్మానం చేశారు. హిందూ ఐక్య వేదిక సంఘం సభ్యులు దసర పండుగ గురించి, హిందూ సంస్కృతి సంప్రదాయాల గురించి అవగాహన కల్పించారు. ఆదే సంప్రదాయ బద్ధంగా దుస్తులు అలంకారంతో దేవాలయానికి వచ్చిన మహిళలకు రాచూరు రామ్మోహన్ సహకారంతో బహుమతులు అందజేశారు. ఆదే విధంగా నవరాత్రి ఉత్సవాల



సందర్భంగా అమ్మవారికి బంగారు కిరీటం కోసం దొంతు రాంమోహన్ తులం బంగారం, గుండ మధుసూధన్ అర్థ తులం బంగారం సమర్పించినట్లు రమేష్ బాబు పేర్కొన్నారు. అనతరం పెద్ద మంగళ హారతి దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. సాయంత్రం కోలాటాలు దాండియా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, నితిన్, కోశాధికారులు పోల గిరిబాబు, సంబు తరుణ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు, మహిళలలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సల్కునూర్ భారత్ పెట్రోల్ బంక్ లో పెట్రోల్ కు బదులుగా నీళ్లు

**బంకు యజమాని మాట దాటవేసే ప్రయత్నం**

**ఈ విషయం బయటికి పొక్కకుండా జాగ్రత్తలు**

**మాకు సంబంధం లేదు కానీ... బైకు ను రిపేర్ చేస్తాం అంటూ మాటలు**

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి:** పెట్రోల్ బంక్ లో పెట్రోల్ కు బదులుగా నీళ్లు వస్తున్నాయని అని ఎవ్వరు కూడా ఈ బంకులో పెట్రోల్ పోయించుకోవద్దు అంటూ వినియోగదారుడు ఆరోపించిన సంఘటన వేములపల్లి మండల పరిధిలోని సల్కునూర్ భారత్ పెట్రోల్ బంక్ లో బుధవారం చోటుచేసుకుంది. వినియోగదారుడు తెలిపిన వివరాల ప్రకారంగా.. నల్గొండ జిల్లా మాడుగులపల్లి పరిధిలోని పాములపహాడ్(రావువారిగూడెం) గ్రామానికి చెందిన నంద్యాల ఉదయ్ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం తన రాయల్ ఎన్ఫీల్డ్ ద్విచక్ర వాహనంపై మిర్యాలగూడ నుండి పాములపహాడ్ వస్తున్న క్రమంలో వేములపల్లి మండలం సల్కునూర్ క్రాస్ రోడ్ వద్ద ఉన్న భారత్ పెట్రోల్ బంక్ లో పెట్రోల్ పోసుకొని కొద్ది దూరం వెళ్లగానే బైకు ఆగిపోయింది. దీంతో మళ్ళీ కొద్ది దూరం వెళ్ళగానే మళ్లీ ఆగిపోయింది. వెంటనే బైక్ మెకానిక్ వద్దకు వెళ్లి చూడగా.. బైక్ ఎంతకు స్టార్ట్ కాకపోయేసరికి ఇంటికి వెళ్ళాడు. దీంతో మరుసటి రోజు బుధవారం బైకు నుండి పెట్రోల్ బయటకు తీసేసరికి పెట్రోల్ కు బదులుగా నీళ్లు రావడంతో.. తిరిగి పెట్రోల్ బంక్ దగ్గరికి వెళ్లి వారిని అడిగారు. వాళ్ళు మాకు ఎలాంటి సంబంధం లేదు అని వాదించారు. దీంతో బంకు యజమానికి, వినియోగదారునికి మధ్య ఘర్షణ జరిగింది. బంక్ యజమాని తన సిబ్బందిని ఒకరిని ఆ బైక్ దగ్గరికి పంపించి పరిశీలించమని చెప్పడంతో, ఇరువురు కలిసి పాములపాడు గ్రామం లో బైక్ ఆగిన



వద్దకు చేరుకొని పరిశీలించగా ఎట్టకేలకు పెట్రోల్లో నీళ్లు కలిశాయని బంకు సిబ్బంది భావించి ఇదే విషయాన్ని తమ యజమానికి తెలియపరచడంతో ఆ యజమాని మాట మారుస్తూ మనకు ఎలాంటి సంబంధం లేదు, నువ్వు అక్కడి నుండి వచ్చేసేయ్ అని అతనికి చెప్పించారు. అతడు వెళ్లే క్రమంలో వినియోగదారుడు వారి బంధువులు అతనిని చుట్టుముట్టి ఇప్పుడు మా బైక్ కరాబ్ అయింది. నువ్వు అలా వెళ్ళిపోతే దీనికి పరిష్కారం ఏంటో చూపించి వెళ్ళమని అడ్డుకున్నారు. దీంతో గ్రామంలోని గ్రామస్తులు గుమ్మగుడి సమస్యను సర్దుమనిగే విధంగా ప్రయత్నించినప్పటికీ బంకు యజమాని దానిని అంగీకరించకుండా నువ్వు ఎవరు చేసుకుంటావో చేసుకోపో అంటూ అక్కడి నుండి వెళ్లిపోయారు అని వాపోయారు.. పెట్రోల్ బంక్ యజమాని మీద చర్యలు తీసుకోవాలని వినియోగదారుడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తామని తెలిపారు....

# అన్నా అని పిలిస్తే నేనున్నానంట: తోకల వెంకన్న

- ప్రజలకు దసరా శుభాకాంక్షలు

**చండూరు క్రైమ్ మిర్రర్:** ఆపద సాపద ఉండి అన్నా అని పిలిస్తే బడుగు, బలహీన వర్గాలకు చెందిన బిడ్డగా తాను ఎప్పుడు నేనున్నా అని... వారి ముందు ఉంటానని మాజీ ఎంపీపీ తోకల వెంకన్న అన్నారు. ప్రజలకు ఆయన దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు. ప్రజల ఆశీస్సులతో వార్డు మెంబర్గా, ఎంపీటీసీగా ఎంపీపీగా కౌన్సిలర్ గా అయ్యానని, తన సతీమణి మున్సిపల్ చైర్ పర్సన్ గా అయిందని తెలిపారు. ప్రజా ప్రతినిధిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవ చేసే అవకాశం లభించడం ఎంతో సంతోషాన్ని,సంతృప్తిని ఇచ్చిందన్నారు. తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము కాకుండా ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి



సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూనే ఉంటానని తెలిపారు. తనకు పదవులు ముఖ్యం కాదని ప్రజల మధ్యనే ఉంటూ వారి సాధక బాధకాల్లో పాలుపంచుకోవడమే ముఖ్యమని వెల్లడించారు. ఆపదని తన ఇంటి తలుపు తట్టే ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తనకు చేతనైనంతలో ఆపన్న హస్తాన్ని అందిస్తూనే ఉంటానని ఇందుకు ఎంత మాత్రం వెనకాడేది లేదన్నారు.

# వావిల్లపల్లి ఎంపీటీసీ బరిలో ఉంటా

- కాంగ్రెస్ పార్టీ మండల మీడియా కన్వీనర్ శ్రీరాముల రవి



**సంస్థాన్ నారాయణపురం అక్టోబర్ 01(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, మండల కాంగ్రెస్ పార్టీ మీడియా కన్వీనర్, గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు శ్రీరాముల రవి ఎంపీటీసీ టికెట్ కోసం ఆశిస్తున్నట్లు వెల్లడించారు. చిన్ననాటి నుండే ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి, అధికారులను స్పందింపజేసి పరిష్కరింపజేసిన రవి, స్థానికంగా ప్రజలలో విశ్వసనీయతను పొందారు. రవి నాన్న శ్రీరాముల మైసయ్య కూడా కొన్ని పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా పనిచేసి పార్టీకి కట్టుబడి 40 సంవత్సరాలుగా పని చేస్తున్నారు, ఇప్పటివరకు ఆ కుటుంబం నుండి కనీసం వార్డు నెంబర్ కూడా చేయలేదు.రవి కూడా పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. అదే విధంగా ఇందిరమ్మ కమిటీ సభ్యునిగా, మండల మీడియా కన్వీనర్ గా ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అధిష్టానం తనకు ఎంపీటీసీ టికెట్ ఇస్తే ప్రజాసేవకు అంకితభావంతో కృషి చేస్తానని శ్రీరాముల రవి తెలిపారు. ప్రజల ఆదరణతోనే పార్టీ మరింత బలపడుతుందని, తాను గెలుపు సాధించి పార్టీ జెండా ఎగురవేస్తానని నమ్మకంగా పేర్కొన్నారు.

# దుర్గాంబిక చండీ హోమం పాల్గొన్న పల్లపు రాకేష్, సాయి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ కనకదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల భాగంగా ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో కుమారులు పల్లపు రాకేష్ పల్లపు సాయి నిర్వహించిన దుర్గాంబిక చండీ హోమం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ హోమం కార్యక్రమంలో ఉరుమడ్ల గ్రామం భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ కనకదుర్గ దేవి దీవెనలు ఈ ప్రాంతంలోని ప్రజలపై ఉండాలని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భవాని మాల దారులు, భక్తులు, యువజన సంఘం నాయకులు కురుపాటి శ్రీకాంత్ మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ప్రజాసేవ చేసేందుకే రాజకీయాలకు వచ్చా

**తెరటుపల్లి మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం**



**గట్టుప్పల క్రైమ్ మిర్రర్:** ప్రజాసేవ చేసేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానని కాంగ్రెస్ పార్టీ యువనేత, తెరటుపల్లి మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం అన్నారు. ప్రజలకు ఆయన దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు.ప్రజల దీవెనలతో సర్పంచిని అయ్యానని నా వంతు సేవ కార్యక్రమాలతో వారి రుణం తీర్చుకుంటున్నానని అన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు చూపిన సేవా మార్గలో తాను పయనిస్తూ స్వగ్రామమే అని కాకుండా ఆపదలో ఉన్న పేద ప్రజలకు తన వంతు సహకారం చేస్తూ వస్తున్నానని తెలిపారు. గట్టుప్పల మండల అభివృద్ధికి తాను సైతం అంటూ ముందడుగు వేస్తున్నట్లు వెల్లడించారు.

# మాజీ మంత్రి మాతృమూర్తి మృతి

**సంతాపం తెలిపిన కేటీఆర్ సంతాపం**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** బీఆరేస్ మాజీ మంత్రి డా. లక్ష్మారెడ్డి మాతృమూర్తి చర్లకోల లక్ష్మమ్మ మృతిచెందారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి హాలో లక్ష్మమ్మ భౌతిక కాయం వద్ద నివాళులర్పించారు.మాజీ మంత్రి, కుటుంబ సభ్యులందరికి కేటీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్ష్మమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

# మునుగోడు అభివృద్ధి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితోనే సాధ్యం

**అనంత చంద్రశేఖర్ గౌడ్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు**



**చండూరు, క్రైమ్ మిర్రర్:** మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారితోనే సాధ్యమని ఆయన అడుగుజాడల్లోనే తాను నడుస్తున్నానని కాంగ్రెస్ చండూరు పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. ప్రజలకు దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు. భగవంతుని దయతో ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు చూపిన సేవ మార్గంలోనే తాను పయనిస్తూ ఆయన శిష్యుడిగా పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ.... ఆపద సాపద వచ్చినా సమస్యలు వచ్చినా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇలాకాలో అవినీతి అక్రమాలకు ఎంత తావు లేదన్నారు. ప్రజలకు ఇబ్బందులు ఉంటే నేరుగా ఎమ్మెల్యే గారిని కలవాలని సూచించారు.

# సంఘటిత భారత నిర్మాణమే ఆర్.ఎస్.ఎస్ లక్ష్యం – బండిరాజుల శంకర్

**చౌటుప్పల్,అక్టోబర్ 01(క్రైమ్ మిర్రర్) :** వ్యక్తి నిర్మాణం ద్వారా సంఘటిత భారత్ నిర్మాణమే రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ లక్ష్యమని ఆర్.ఎస్.ఎస్. యాదాద్రి భువనగిరి జిల్లా సహసంఘచాలక్ బండిరాజుల శంకర్ అన్నారు. సంఘ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా పంతంగి గ్రామంలో నిర్వహించిన విజయదశమి ఉత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 1925 లో విజయదశమి పర్వదినం రోజున కేవలం ఐదుగురు బాలలతో పరమ పూజ్య డాక్టర్ జీ స్థాపించిన రా.స్వ.సం. ఇంతింతై వటుడింతై అన్న చందంగా ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా వేలాది శాఖలతో, లక్షలాది మంది స్వయంసేవకులతో కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఆయన అన్నారు. సంఘానికి ఊపిరి అయిన శాఖా పద్ధతి ద్వారా దేశం కోసం పని చేసే ఎంతోమంది కార్యకర్తలు నిర్మాణమై దేశ సేవలో ముందున్నారని అన్నారు. ఎక్కడ ఆపద వస్తే అక్కడ సేవలు అందించడానికి స్వయంసేవకులు ముందుంటారని అన్నారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా "పంచ పరివర్తన్" పై ప్రత్యేక శ్రద్ధతో సంఘం కార్యక్రమాల రూపకల్పన చేసిందని చెబుతూ సమాజంలో ఎలాంటి అంతరాలు లేని సామాజిక సమరసత సాధన, కుటుంబ వ్యవస్థను శక్తివంతం చేయడం, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం, స్వదేశీ భావనను పెంపొందించడం, పౌర విధులను సక్రమంగా పాటించడం–ఈ ఐదు విషయాల పట్ల సమాజంలో జాగృతి కల్పించడం కోసం




ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నిమ్స్ రిటైర్డ్ ఉద్యోగి యంజాల యాదయ్య మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక సంఘం చేస్తున్న సేవలు ఎంతో శ్లాఘనీయమని అన్నారు. కార్యక్రమానికి ముందు పంతంగి గ్రామ వీధుల్లో పథసంచలన్ నిర్వహించారు. కార్యక్రమంలో బాతరాజు ఆగయ్య,చినుకని యువరాజు,వెలిజాల మహేశ్,దూడల బిక్షం,చినుకని మల్లేశం,శాగ చంద్రశేఖర్, బాతరాజు వెంకటేష్, భాస్కర్, లింగస్వామి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# బుక్కా సత్యనారాయణకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత సాఫల్య జాతీయ అవార్డు 2025



**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ కవి రచయిత సామాజిక సేవకులు డాక్టర్ బుక్కా సత్యనారాయణ కు డాక్టర్ దోమ నా చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు వారు అందించే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత సాఫల్య జాతీయ పురస్కా నికి ఎంపిక అయ్యారు.ఈ మేరకు ఆయనకు బుధవారం సమాచారం అందింది.డాక్టర్ దోమలు చెన్నారావు వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు వారు తమ సంస్థ దశమ వార్షికోత్సవం పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన లబ్ద ప్రతిష్టులైన వారిని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత సాఫల్య జాతీయ అవార్డు 2025 ప్రధానం ఎంపిక చేసి వారిని హైదరాబాద్ నగరానికి సగర్వంగా ఆహ్వానించి రవీంద్రభారతిలో పురస్కారం ఈ నెల 12 న పురస్కారం ప్రధానం చేయనున్నారు. ఈ క్రమంలో ఖమ్మం కవి డాక్టర్ బుక్కా సత్యనారాయణ సాహితీ విభాగంలో సామాజిక సేవలో విశేష కృషి చేస్తున్నందుకు గాను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత సాఫల్య జాతీయ అవార్డు 2025 పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ నెల 23 న రవీంద్రాభారతిలో ఉదయం 10 నుండి జరిగే తమ సంస్థ దశమ వార్షికోత్సవ వేడుకలలో సత్యనారాయణకు ఈ పురస్కారం ప్రధానం పేరునట్లు ఆ సంస్థ నిర్వాహకులు దోమల చిన్నారావు తెలిపారు. డాక్టర్ సత్యనారాయణ తన సాహితీ క్షేత్రంలో మట్టి మనుషుల మౌనం నివురు గప్పిన నిజం 60 ఏళ్ల సామాజిక సాహితీ ప్రస్థానం మొదలైన పుస్తకాలు రచించి ముద్రించి తన కలం ద్వారా ప్రజలలో చైతన్యం రగిలించారు. వీరుపూర్తి కాలపు వికాస వేదిక సాహితీ సంస్థ గౌరవాధ్యక్షులుగా పనిచేయుచున్నారు.ఇంకా వివిధ రంగాలలో వివిధ సంఘాలలో పూర్తికాలకు సభ్యులుగా సామాజిక సేవలో పనిచేస్తున్నారు. ఈనెల 12న హైదరాబాదులో జరిగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత సాఫల్య జాతీయ పురస్కారం ప్రధాన ఉత్సవానికి ముఖ్య అతిథులుగా మన భారత ప్రధాని నరేంద్ర మోడీ జి స్నేహితుడు డాక్టర్ అశ్వినీ కుమార్ పాండ్యా గుజరాత్ ఇంటర్నేషనల్ సోషల్ వర్కర్ సీనియర్ సెంట్రల్ రైల్వే కమీషన్ ఆఫీసర్ (రిటైర్) డాక్టర్ ఆలపాటి ధర్మారావు( టాగ్ లైన్ కింగ్) ప్రపంచ మోటివేషనల్ స్పీకర్ హైదరాబాద్.డాక్టర్ దాడి సత్యనారాయణ( ఎక్స్ మేయర్ విశాఖపట్నం ఆంధ్ర ప్రదేశ్.) నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ చైర్మన్.ముఖ్య అతిథులుగా ఎస్కే రెహమాన్ (ఐఆర్ఎస్) చీఫ్ కమిషనర్ సెంట్రల్ జిఎస్టి.డాక్టర్ బి నాగేశ్వరరావు ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ న్యూఢిల్లీ. డాక్టర్ బి శ్రీనివాసరావు సీనియర్ న్యాయవాది సుప్రీంకోర్టు. తదితరులు హాజరవుతున్నట్లు చెప్పారు.ఖమ్మం కవి డాక్టర్ సత్యనారాయణ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత సాఫల్య పురస్కారానికి ఎంపిక కావటం పట్ల పలు సాహితీ సంస్థల బాధ్యులు మువ్వా శ్రీనివాసరావు మామా పురుషోత్తం రాస మల్ల ఉపేందర్ దాస రోజు శ్రీనివాసరావు కట్టుకోజుల రమేష్ కపిల రామ్ కుమార్ వికాస వేదిక సాహితీ సమస్త రాష్ట్ర అధ్యక్షులు సాధనాల వెంకటస్వామి నాయుడు ప్రధాన కార్యదర్శి లేనని శ్రీనివాస్ కొంపెల్లి రామయ్య ఆంబో జయవాస్ గాజుల భారతి తిరునగిరి శ్రీనివాస్ ఆవుల వీరభద్రం ప్రముఖ ప్రకృతి సేవకులు జయరాజు ములక సురేష్ తెలంగాణ రచయితల వేదిక అధ్యక్షులు డాక్టర్ ఆంజనేయులు పలువురుకవులు రచయితలు సాహితీ సంస్థల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# ప్రజాసేవ చేసేందుకే రాజకీయాలకు వచ్చా

## తెరటుపల్లి మాజీ సర్పంచ్ వీరమళ్ల శ్రీశైలం



**గట్టుప్పల క్రైమ్ మిర్రర్:** ప్రజాసేవ చేసేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానని కాంగ్రెస్ పార్టీ యువనేత, తెరటుపల్లి మాజీ సర్పంచ్ వీరమళ్ల శ్రీశైలం అన్నారు. ప్రజలకు ఆయన దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడారు.ప్రజల దీవెనలతో సర్పంచిని అయ్యానని నా వంతు సేవ కార్యక్రమాలతో వారి రుణం తీర్చుకుంటున్నానని అన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు చూపిన సేవా మార్గంలో తాను పయనిస్తూ స్వగ్రామమే అని కాకుండా ఆపదలో ఉన్న పేద ప్రజలకు తన వంతు సహకారం చేస్తూ వస్తున్నానని తెలిపారు. గట్టుప్పల మండల అభివృద్ధికి తాను సైతం అంటూ ముందడుగు వేస్తున్నట్లు వెల్లడించారు.

# మాజీ మంత్రి మాతృమూర్తి మృతి

## సంతాపం తెలిపిన కేటీఆర్ సంతాపం



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** బీఆరేస్ మాజీ మంత్రి డా. లక్ష్మారెడ్డి మాతృమూర్తి చర్లకోల లక్ష్మమ్మ మృతిచెందారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి హాల్ లక్ష్మమ్మ భౌతిక కాయం వద్ద నివాళులర్పించారు.మాజీ మంత్రి, కుటుంబ సభ్యులందరికీ కేటీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్ష్మమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

# మునుగోడు అభివృద్ధి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితోనే సాధ్యం

## అనంత చంద్రశేఖర్ గౌడ్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు



**చండూరు, క్రైమ్ మిర్రర్:** మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారితోనే సాధ్యమని ఆయన అడుగుజాడల్లోనే తాను నడుస్తున్నానని కాంగ్రెస్ చండూరు పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. ప్రజలకు దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు. భగవంతుని దయతో ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు చూపిన సేవ మార్గంలోనే తాను పయనిస్తూ ఆయన శిష్యుడిగా పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ.... ఆపద సాపద వచ్చినా సమస్యలు వచ్చినా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇలాకాలో అవినీతి అక్రమాలకు ఎంత తావు లేదన్నారు. ప్రజలకు ఇబ్బందులు ఉంటే నేరుగా ఎమ్మెల్యే గారిని కలవాలని సూచించారు.

# సంఘటిత భారత నిర్మాణమే ఆర్.ఎస్.ఎస్ లక్ష్యం - బండిరాజుల శంకర్

**చౌటుప్పల్,అక్టోబర్ 01(క్రైమ్ మిర్రర్) :** వ్యక్తి నిర్మాణం ద్వారా సంఘటిత భారత్ నిర్మాణమే రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ లక్ష్యమని ఆర్.ఎస్.ఎస్. యాదాద్రి భువనగిరి జిల్లా సహసంఘచాలక్ బండిరాజుల శంకర్ అన్నారు. సంఘ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా పంతంగి గ్రామంలో నిర్వహించిన విజయదశమి ఉత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 1925 లో విజయదశమి పర్వదినం రోజున కేవలం ఐదుగురు బాలలతో పరమ పూజ్య డాక్టర్ జీ స్థాపించిన రా.స్వ.సం. ఇంతింతై వటుడింతై అన్న చందంగా ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా వేలాది శాఖలతో, లక్షలాది మంది స్వయంసేవకులతో కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఆయన అన్నారు. సంఘానికి ఊపిరి అయిన శాఖా పద్ధతి ద్వారా దేశం కోసం పని చేసే ఎంతోమంది కార్యకర్తలు నిర్మాణమై దేశ సేవలో ముందున్నారని అన్నారు. ఎక్కడ ఆపద వస్తే అక్కడ సేవలు అందించడానికి స్వయంసేవకులు ముందుంటారని అన్నారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా "పంచ పరివర్తన్" పై ప్రత్యేక శ్రద్ధతో సంఘం కార్యక్రమాల రూపకల్పన చేసిందని చెబుతూ సమాజంలో ఎలాంటి అంతరాలు లేని సామాజిక సమరసత సాధన, కుటుంబ వ్యవస్థను శక్తివంతం చేయడం, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం, స్వదేశీ భావనను పెంపొందించడం, పౌర విధులను సక్రమంగా పాటించడం-ఈ ఐదు విషయాల పట్ల సమాజంలో జాగృతి కల్పించడం కోసం




ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నిమ్స్ రిటైర్డ్ ఉద్యోగి యంజాల యాదయ్య మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక సంఘం చేస్తున్న సేవలు ఎంతో శ్లాఘనీయమని అన్నారు. కార్యక్రమానికి ముందు పంతంగి గ్రామ వీధుల్లో పథసంచలన్ నిర్వహించారు. కార్యక్రమంలో బాతరాజు ఆగయ్య,చినుకని యువరాజు,వెలిజాల మహేశ్,దూడల బిక్షం,చినుకని మల్లేశం,శాగ చంద్రశేఖర్, బాతరాజు వెంకటేష్, భాస్కర్, లింగస్వామి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# బుక్కా సత్యనారాయణకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత సాఫల్య జాతీయ అవార్డు 2025

**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ కవి రచయిత సామాజిక సేవకులు డాక్టర్ బుక్కా సత్యనారాయణ కు డాక్టర్ దోమ నా చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు వారు అందించే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత సాఫల్య జాతీయ పురస్కానికి ఎంపిక అయ్యారు.ఈ మేరకు ఆయనకు బుధవారం సమాచారం అందింది.డాక్టర్ దోమలు చెన్నారావు వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు వారు తమ సంస్థ దశమ వార్షికోత్సవం పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన లబ్ధ



ప్రతిష్ఠులైన వారిని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత సాఫల్య జాతీయ అవార్డు 2025 ప్రధానం ఎంపిక చేసి వారిని హైదరాబాద్ నగరానికి సగర్వంగా ఆహ్వానించి రవీంద్రభారతిలో పురస్కారం ఈ నెల 12 న పురస్కారం ప్రధానం చేయనున్నారు. ఈ క్రమంలో ఖమ్మం కవి డాక్టర్ బుక్కా సత్యనారాయణ సాహితీ విభాగంలో సామాజిక సేవలో విశేష కృషి చేస్తున్నందుకు గాను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత సాఫల్య జాతీయ అవార్డు 2025 పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ నెల 23 న రవీంద్రాభారతిలో ఉదయం 10 నుండి జరిగే తమ సంస్థ దశమ వార్షికోత్సవ వేడుకలలో సత్యనారాయణకు ఈ పురస్కారం ప్రధానం చేయనున్నట్లు ఆ సంస్థ నిర్వాహకులు దోమల చిన్నారావు తెలిపారు. డాక్టర్ సత్యనారాయణ తన సాహితీ క్షేత్రంలో మట్టి మనుషుల మౌనం నివురు గప్పిన నిజం 60 ఏళ్ల సామాజిక సాహితీ ప్రస్థానం మొదలైన పుస్తకాలు రచించి ముద్రించి తన కలం ద్వారా ప్రజలలో చైతన్యం రగిలించారు. వీరుపూర్తి కాలపు వికాస వేదిక సాహితీ సంస్థ గౌరవాధ్యక్షులుగా పనిచేయుచున్నారు.ఇంకా వివిధ రంగాలలో వివిధ సంఘాలలో పూర్తికాలకు సభ్యులుగా సామాజిక సేవలో పనిచేస్తున్నారు. ఈనెల 12న హైదరాబాదులో జరిగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత సాఫల్య జాతీయ పురస్కారం ప్రధాన ఉత్సవానికి ముఖ్య అతిథులుగా మన భారత ప్రధాని నరేంద్ర మోడీ జి స్నేహితుడు డాక్టర్ అశ్విని కుమార్ పాండ్యా గుజరాత్ ఇంటర్నేషనల్ సోషల్ వర్కర్ సీనియర్ సెంట్రల్ రైల్వే కమిషన్ ఆఫీసర్ (రిటైర్) డాక్టర్ అలపాటి ధర్మారావు( టాగ్ లైన్ కింగ్) ప్రపంచ మోటివేషనల్ స్పీకర్ హైదరాబాద్.డాక్టర్ దాడి సత్యనారాయణ( ఎక్స్ మేయర్ విశాఖపట్నం ఆంధ్ర ప్రదేశ్.) నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ చైర్మన్.ముఖ్య అతిథులుగా ఎస్కే రెహమాన్ (ఐఆర్ఎస్) చీఫ్ కమిషనర్ సెంట్రల్ జీఎస్టి.డాక్టర్ బి నాగేశ్వరరావు ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ న్యూఢిల్లీ. డాక్టర్ బి శ్రీనివాసరావు సీనియర్ న్యాయవాది సుప్రీంకోర్టు. తదితరులు హాజరవుతున్నట్లు చెప్పారు.ఖమ్మం కవి డాక్టర్ సత్యనారాయణ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత సాఫల్య పురస్కారానికి ఎంపిక కావటం పట్ల పలు సాహితీ సంస్థల బాధ్యులు మువ్వా శ్రీనివాసరావు మామా పురుషోత్తం రాస మల్ల ఉపేందర్ దాస రోజు శ్రీనివాసరావు కట్టుకోజుల రమేష్ కపిల రామ్ కుమార్ వికాస వేదిక సాహితీ సమస్త రాష్ట్ర అధ్యక్షులు సాధనాల వెంకటస్వామి నాయుడు ప్రధాన కార్యదర్శి లేనని శ్రీనివాస్ కొంపెల్లి రామయ్య ఆంబో జయవాస్ గాజుల భారతి తిరునగిరి శ్రీనివాస్ ఆవుల వీరభద్రం ప్రముఖ ప్రకృతి సేవకులు జయరాజు ములక సురేష్ తెలంగాణ రచయితల వేదిక అధ్యక్షులు డాక్టర్ ఆంజనేయులు పలువురుకవులు రచయితలు సాహితీ సంస్థల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# నాన్నగారి ఆశయాలను కొనసాగించడమే లక్ష్యం: యువనేత మంచుకొండ సంజయ్



## యువత స్వయంకృషితో ఎదగాలి

**మాజీ జెడ్పీటీసి దశరథ్ నాయక్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** యువత స్వయంకృషితో ఎదగాలని కడ్తాల్ మాజీ జెడ్పీటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. యువత ఒకరిపై ఆధారపడకుండా స్వయంకృషితో ఎదిగినప్పుడే దేశం అభివృద్ధిలో పయనిస్తుందని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందకుండా తమలో ఉన్న ప్రతిభను వెలికి తీసి స్వయంకృషితో ఎదగాలని అన్నారు. బుధవారం మండలంలోని గానుగుమర్ల తండ గ్రామంలో పద్మ పవన్ దంపతులు నూతనంగా ఏర్పాటుచేసిన బోడియా నాయక్ కిరణం షాప్ ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. స్వయంకృషితో వ్యాపారం ప్రారంభించిన సందర్భంగా వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ సేవ్య నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భిక్య నాయక్ నాయకులు మోత్య నాయక్ శీను నాయక్ లక్పతి నాయక్ భీమన్ టిక్ లాల్ రాజు చందర్ లక్ష్మణ్ పవన్ శీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

**కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపురం అక్టోబర్ 01(క్రైమ్ మిర్రర్):** దుర్గాష్టమి, మహార్నవమి, విజయదశమి పర్వదినాలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి సంస్థాన్ నారాయణపురం గ్రామ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. లోకకంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి సాధించిన విజయానికి, దుష్టశక్తులపై దైవశక్తుల గెలుపునకు ప్రతీకగా జరుపుకునే పండుగ దసరా అని వివరించారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తివంతమైనదైనా.. మంచితనాన్నే అంతిమ విజయం వరిస్తుందని పేర్కొన్నారు. ఆ జగన్మాత ఆశీస్సులతో ఈ దసరా పండుగ అందరి జీవితాలలో వెలుగులు నింపాలని, సుఖశాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, అన్ని పనులలో విజయాలు సాధించాలని, దుర్గాదేవి దీవెనలు, ఆశీస్సులు కుటుంబంలోని ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుతూ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.



**ప్రజలకు దసరా పర్వదిన శుభాకాంక్షలు**



**చండూరు,క్రైమ్ మిర్రర్ :** తన తండ్రి మంచుకొండ వెంకన్న గారి ఆశయాలను కొనసాగించడమే తనయుడిగా తనకున్న లక్ష్యం అని యువ నేత మంచు కొండ సంజయ్ అన్నారు. ప్రజలకు ఆయన దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు. సర్పంచ్ గా ఎంపీపీగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా, జాతీయ టెలికం డైరెక్టర్గా ఇలా పలు పదవులు అలంకరించి ప్రజల్లోనే కాదు చండూరు అభివృద్ధిలో తన తండ్రి చెరగని ముద్ర వేసుకున్నారని తెలియజేశారు. ప్రజలు ఆయన్ను బాస్ గా పిలిచేవారని మంచుకొండ వెంకన్నగా కంటే బాస్ గానే ఆయన పిలవబడేవారని బాస్ అంటే ఈ చుట్టుపక్కల తెలియని వారే ఉండరని అన్నారు. ఆయన అందించిన విలువలను కాపాడుకుంటూ భావితరాలకు అందించేందుకు తానోక్ వారధి అవుతానన్నారు. చండూరులో ప్రభుత్వ ఆసుపత్రి, మార్కెట్ యార్డ్, పోలీస్ క్వాటర్ నిర్మాణం, బిఎస్ఎన్ఎల్ టవర్, ఖాదీ బండార్, బ్రహ్మంగారి గుడి నుంచి కస్తాల ఎక్స్ రోడ్ వరకు డబల్ రోడ్డు, ఎమ్మార్వో, ఎండిఓ ఆఫీస్ భవనాలు ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన చండూరు అభివృద్ధిలో చిరస్మరణీయుడు అన్నారు. ఆయన వారసుడిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తనకు ప్రజలు నిండు మనసుతో దీవించి కౌన్సిలర్ అవకాశం ఇచ్చారన్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నానని తెలిపారు.



## క్షయ రహిత సమాజం టీబీ ముక్త భారత్ లక్ష్యం"

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ లో వైద్య శాఖ ఆధ్వర్యంలో చాతి ఎక్సరే శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఎల్.చరణ్ నాయక్ మాట్లాడుతూ క్షయవ్యాధి త్వరగా గుర్తించి చికిత్స ప్రారంభించడం, 2025 నాటికి దేశం మొత్తాన్ని క్షయవ్యాధి రహితంగా మార్చడం టీబీ ముక్త భారత్ లక్ష్యం అని తెలియజేశారు. రెండు వారాలకు మించి దగ్గు, బరువు కోల్పోవడం, తేమడలో రక్తజీరలు, రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే టీబీగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాల్సిందిగా కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టీబీ పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో 90 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమాంజలి,దీపిక ఆనంద్ గౌడ్, టీబీ కోఆర్డినేటర్ ప్రసాద్, మాధవరెడ్డి, కళావతి, జయమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరువులో గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద చెరువులో గుర్త తెలియని సుమారు 30 నుండి 35 సంవత్సరాల వయసు గల మగ వ్యక్తి మృతదేహం లభ్యం కావడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు తెలుపుతూ మృతుని వివరాలు తెలిసినవారు 8712662390 నెంబర్కు సంప్రదించాలని బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి విజయదశమి శుభాకాంక్షలు

**తెలంగాణ హెూమియో డాక్టర్స్ అసోసియేషన్- రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినుకని శివప్రసాద్**



**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 01(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రప్రజలందరికి తెలంగాణ హెూమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినుకని శివప్రసాద్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. లోక కంటకులు, దుష్టశక్తుల మీద దైవ శక్తుల స్ఫూర్తి దాయక విజయానికి దసరా పండగ ప్రతీక అని అన్నారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో, సంతోషాలతో తూలతూగేలా అందరికీ జగన్మాత దీవెనలు లభించాలని డాక్టర్ చినుకని శివప్రసాద్ ఆకాంక్షించారు.

## గట్టుప్పల మండల అభివృద్దే నా ఆకాంక్ష

**ప్రజలకు దసరా పర్వదిన శుభాకాంక్షలు: కర్నాటి వెంకటేశం**



**గట్టుప్పల, క్రైమ్ మిర్రర్:** గట్టుప్పల మండల అభివృద్దే తన ఆకాంక్ష అని అందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తూనే ఉంటానని మాజీ జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం అన్నారు. ప్రజలకు ఆయన దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు. ఆ భగవంతుడి దయతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. గట్టుప్పల మండల ఏర్పాటు నుంచి అభివృద్ధి బాటలో పయణించడానికి తన వంతు కృషి చేస్తూ వస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆదరాభిమానాలతో ఎంపీటీసీ, ఆప్కో డైరెక్టర్, జడ్పిటిసి పదవులు చేపట్టానని వారి రుణం తీర్చుకునేందుకు ప్రజాసేవే పరమావధిగా ముందుకు పోతున్నట్లు తెలిపారు. అధికార పక్షమా లేక ప్రతిపక్షం అనేది కాదు తాను ఎప్పుడు ప్రజలపక్షంగానే ఉంటానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎల్లవేళల సేవలను అందజేస్తూ ఉంటాను అన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తలను ఎంత ఇబ్బందులు పెట్టిన మరింత ఉవ్వెత్తున ఎగిసిపడతారు

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ, రాష్ట్ర యువ నాయకుడు పట్లోళ్ల కార్తీర్‌రెడ్డి**



**గండిపేట(క్రైం మిర్రర్):** బీఆర్ఎస్ కార్యకర్తలను ఎన్ని ఇబ్బందులకు పెట్టిన మరింత ఉవ్వెత్తున ఉత్సాహంగా ఎగసిపడతారని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ, రాష్ట్ర యువ నాయకుడు పట్లోళ్ల కార్తీర్‌రెడ్డి అన్నారు. బుధవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వ కాలనీని సందర్శించి ఈ మధ్య కాలనీ సంక్షేమ సంఘం సమావేశంలో జరిగిన తోపులాటలో సంబంధం లేని వారిపై ఎఫ్ఐఆర్ చేర్చి ఇబ్బందులకు గురి అయిన కుటుంబాలను ఆయన పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ అసెంబ్లీ నుంచి నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రకాశ్‌గౌడ్ ఒక పెద్ద మనిషిగా వ్యవహరించి రెండు వర్గాలను సమాధాన పరిస్తే బాగుండేదని, అట్లు వ్యవహరించక ఒక వైపు కొమ్ము కాయడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. మొన్నటి శాసన సభ ఎన్నికలలలో ఉపేంద్రనాథ్‌రెడ్డి వర్గీయులు బీఆర్ఎస్ పర్టీకి పని చేసి ప్రకాశ్‌గౌడ్ గెలుపుకు తమవంతు కృషి చేసినను పరిష్కారంగా తాను పార్టీ మారి తనకు మద్దతు తెలిపిన వారికి బమానంగా పోలీసు కేసుల పాలు చేయడం వింత కాగా ఇలాంటి పోలీసు కేసులనేది కేవలం మణికొండకే పరిమితం కాదనీ ఈ మధ్యకాలంలో శంషాబాద్‌లో ఒక బీసీ నాయకుడిపై కూడా తప్పుడు సమాచారం మేరకు కేసులు పెట్టడం జరిగిందనీ కార్తీక్‌రెడ్డి దుయ్యబట్టారు. కేసులు పెట్టినంత మాత్రన బీఆర్ఎస్ కార్యకర్తలు బెదిరిపోయేది లేదని సమయం వచ్చినప్పుడు ప్రజలు ఇంతకు ఇంత బదులు అప్పచెపుతారన్నారు. పోలీసుల చేత బెదిరించడం అనేది మంచి సంస్కారం కాదని హితవు పలుకుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ మారానని తెలిపిన ప్రకాష్‌గౌడ్, అభివృద్ధిలో భాగమైన రాయదుర్గం నుంచి హైదరాబాద్ ఎయిర్‌పోర్టు కరకు మెట్రో రైల్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తే ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. పూర్తయిపోయే పరిస్థితి ఉన్న మెట్రో రైల్ వచ్చి ఉంటే రాజేంద్రనగర్ అసెంబ్లీ పరిధిలో నివసించే మొత్తం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండేదన్నారు. పై పెచ్చు స్థానికులు విపపరీతంగా ఉన్న ట్రాఫిక్ సమస్య నుంంచి బయటపడే వారని స్థానికుల ఆస్తి విలువలు గణనీయంగా పెరిగేదని, ఇంత పాటి ప్రజా సౌకర్యం చేయలేని శాసన సభ్యులు ఉంటే ఏమిటి లేకుంటే ఏమిటన్నారు. ప్రజా ప్రయోజనార్థం ఎంతో ఉపయోగపడే మెట్రో రవాణా సంస్థ కోసం రాబోయే కాలంలో ప్రజల సహకారంతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి రాష్ట్ర ప్రభుత్వాన్ని మెడలు వంచి పప్పించే దిశగా పని చేస్తామని హెచ్చరించారు. ప్రజాసౌకర్యార్థం కాలనీకి సంబంధించిన ఆరవై ఫీట్‌ల రహదారి మార్గాన్నికి సంబంధించిన అడ్డంకులను తొలగించి ప్రజలు వాడుకోవడానికి వీలు కల్పించపాలని శాసన సభ్యుడిని, మున్సిపల్ చైర్మన్‌ను పలుమార్లు అడిగిన కేవలం కాకమ్మ కథలు చెప్పడం పరిపాటుకాగ స్థానికుల సహకారంతో అట్టి రహదారి మార్గాన్ని సుగమనం చేయడంలో అధ్యక్షునిగా తనపాత్ర అందరికీ తెలిసిన విషయం అని ఉపేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. పై పెచ్చు తామేమో సాధించామని ఈ రహదారిని ప్రారంభోత్సవం చేయడం వింతగా ఉందని మణికొండలో కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలను కాపాడవలసిన బాధ్యతను గుర్తు చేస్తూ అందు కోసం నడుం బిగించి పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అధ్యక్షులు సీతారాం దులిపాల, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీద నరేందర్, అందే లక్ష్మణరావు, రాజేంద్రప్రసాద్, సంఘం శ్రీకాంత్, బొడ్డు శ్రీధర్, మాలాద్రి నాయుడు, సుమనలిని, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచవటి కాలనీలో దుర్గామాత పూజల్లో పాల్గొన్న భారత రాష్ట్ర సమితి పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ యువ నాయకులు కార్తీక్‌రెడ్డి



**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పంచవటి కాలనీ రోడ్ నెంబర్ 10లో గల శ్రీ లలిత సమేత కామేశ్వర ఆలయంలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. గత తొమ్మిది రోజులుగా జరుగుతున్న శ్రీదేవి నవరాత్రుల ఉత్సవాలకు భారత రాష్ట్ర సమితి పార్టీ యువ నాయకులు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక రామాలయం ట్రస్టు అధ్యక్షులు భీమ్‌రెడ్డి, కార్యదర్శి రామారావు, సభ్యులు సురేందర్‌రెడ్డి, భక్తులు తదితరులు జగన్నాత పూజానంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి నారనీ, తత్ పర్యంతరం కాలనీ అధ్యక్షులు సీతారాం ృధూళిపాళ దంపతుల ఆధ్వర్యంలో విచ్చేసిన భక్తులందరికి అన్నప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ళ ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్ట మీద నరేందర్, అందే లక్ష్మణరావు, సుమనాలిని, మాల్యాద్రి నాయుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పూజాకార్యక్రమంలో పాల్గొన్న పాల్వాయి స్రవంతిరెడ్డి

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయములో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారు మహిషాసురమర్దినీ దేవి మాతగా దర్శనమిచ్చారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి హాజరై అమ్మవారికి నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.





**దుర్గామాతకు పూజలు నిర్వహించిన గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్**

**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో దుర్గామాతకు అంగరంగ వైభవంగా పూజలు జరుగుతున్నాయి. శ్రీ దుర్గాదేవి పూజా, హోమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డిలు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పర్వేద శ్రీనివాస్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్.




**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** గత రెండు రోజులుగా హిట్ మ్యాన్ గ్రౌండ్ చిన్న మంగళవారం లో జరిగిన ఆలూరు ప్రీమియర్ లీగ్ యందు ఫైనల్ మ్యాచ్ అంబేద్కర్ సీనియర్ టీం వర్సెస్ టాక్సిన్ స్క్వాడ్ మధ్య జరిగింది. ఫైనల్ విజేత : టాక్సిక్ స్క్వాడ్ రన్నర్ : అంబేద్కర్ సీనియర్ టీం లు నిలిచాయి. విజయం సాధించిన టీమ్లకు మెమోరియల్ నిర్వాహకులు పర్వేద ప్రవీణ్, పర్వేద ప్రశాంత్ బహుమతులు అందించారు. మొదటి బహుమతి రూ. 10,000 మరియు ట్రోఫీ రెండవ బహుమతి రూ 5,000 మరియు ట్రోపి ఇవ్వటం జరిగింది. ఈ ట్రోఫీ నిర్వహించడానికి సహకరించిన మరియు వీక్షించడానికి వచ్చిన గ్రామస్తులకు టోపీనిర్వహక్కులు ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు...



**వల్లెపు మాధవరావు:** శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ : జాతీయ బిసి సంక్షేమ సంఘం శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు వల్లెపు మాధవరావు తెలంగాణ ప్రజలకు విజయదశమి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ దుర్గామాత ఆశీస్సులతో సుఖ సంతోషాలతో సంతోషంగా ఉండాలని తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులు ఆశీర్వాదం ప్రతి ఒక్కరు పై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నారు.

## అలరించిన జంగిరెడ్డి భక్తి గీతాలు

ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరులోని పద్మావతి కాలనీలో భావనారుషి యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఏర్పాటుచేసిన భక్తి గీతాలాపన కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెవిఎస్ ఫౌండేషన్ చైర్మన్ కర్నాటి విద్యాసాగర్ హాజరై ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎత్తపు మధుసూదన్ రావు, మాజీ సర్పంచ్ కోడిగిరి బాబు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్. కోడి శ్రీనివాసులు,డిసిసిబి డైరెక్టర్, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు జూలూరు శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ గుంటి వెంకటేశం,మాస్టర్ వీవర్స్ సంఘం అధ్యక్షుడు జూలూరు ఆంజనేయులు, సిపిఎస్ అధ్యక్షుడు చెరుపల్లి కృష్ణ,గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, భావనాఋషి యూత్ అధ్యక్షుడు గంజి వెంకటేశం, కోడి నరేష్, మణికుమార్, శ్రీకాంత్, అంజి, చెరుపల్లి నరేష్, చెరుపల్లి వెంకన్న,రాఘవేంద్ర, భాస్కర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దంపతులు

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా:** పరిగి పట్టణంలోని బహార్ పేట్ హనుమాన్ దేవాలయంలో బుధవారం శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత అమ్మవారిని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి – ఉమారెడ్డి గార్ల దంపతులు స్థానిక నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ జెడ్పిటిసి ఎస్పీ బాబయ్య, దుర్గామాత ఉత్సవాల కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# దుర్గ మాతను దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**క్రైం మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కనకదుర్గ అమ్మవారు బుధవారం మహిషాసుర మర్దిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. శరన్నవరాత్రి ఉత్సవాలకు కుల్కచర్ల మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేకమైన పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొలుసని భీమ్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ కుల్కచర్ల పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, కుల్కచర్ల మాజీ ఎంపీటీసీ సెల్మిళ్ళ ఆనందం, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, కుల్కచర్ల మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, మాజీ ఎంపీపీ పరమటి అంజయ్య గౌడ్, ఇప్పాయిపల్లి మాజీ ఎంపీటీసీ మాలే రఘు, గుండుమల్ల ఆనంద్ కుమార్, మాజీ సర్పంచ్ బొలుసని బాల్రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పసుల మల్లయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కుంపల్లి నర్సింలు, యువ నాయకులు మందుల శంకర్, పసుల మల్లయ్య,విజయ్ కుమార్, జంగం మల్లయ్య, కమ్మరి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పాయపల్లిలో ఘనంగా సామూహిక కుంకుమార్చన కార్యక్రమం



గ్రామంలోని మహిళలు భక్తిశ్రద్ధలతో దుర్గ మాత అమ్మవారిని దర్శించుకుని కుంకుమార్చన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. అలాగే ఈ కుంకుమార్చన కార్యక్రమంలో ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన బద్రిగారి గంగాధర్ ఎస్పై అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు చిన్నారులు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మందుబాబులకు షాక్.. పండగ రోజే మద్యం దుకాణాలు బంద్..

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు, పల్లెల్లో దసరా పండుగ శోభ సంతరించుకుంది. పండగ నిర్వహించుకునేందుకు నగరాలు, పట్టణాల నుంచి ప్రజలు సొంత ఊర్లకు చేరుకుంటున్నారు. అయితే ఈ ఏడాది దసరా పండుగలో ఓ ఆసక్తికర విషయం చోటుచేసుకుంది. గాంధీ జయంతి రోజే (అక్టోబర్ 2న) దసరా పండగ వచ్చింది. అయితే, ఇందులో స్పెషల్ ఏముంది అనుకుంటున్నారు. గాంధీ జయంతి రోజున మద్యం, మాంసం దుకాణాలను రాష్ట్ర ప్రభుత్వం మూసివేస్తుంది. దీంతో పండగ వేళ మద్యం ప్రియులకు షాక్ తగిలినట్లు అయ్యింది. అయితే, రేపటి కోసం కొంతమంది ఇప్పటి నుంచే షాపుల ముందు బారులు తీరుతున్నారు. రేపు(గురువారం) హైదరాబాద్ నగరవ్యాప్తంగా మద్యం, మాంసం దుకాణాలు బంద్ కావడంతో.. సిటీలోని వైన్ షాపుల వద్ద రద్దీ పెరిగింది. నగరంలో ఎక్కడ చూసినా మాంసం, మద్యం దుకాణాలు జనాలతో కిక్కిరిసిపోతున్నాయి. గాంధీ జయంతి ఎఫెక్ట్‌తో.. నిన్న(మంగళవారం) ఒక్కరోజే రూ. 270 కోట్ల వ్యాపారం జరిగినట్లు సమాచారం. ఈ మేరకు ఇవాళ(బుధవారం) రూ. 300 కోట్ల సేల్స్ పెరగవచ్చని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

# హైదరాబాద్‌లో రోడ్డుపై పడ్డ మద్యం సీసాలు..

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రామంతపూర్ స్ట్రీట్ నెంబర్ 8లో లిక్కర్ డీసీఎంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకున్న ఘటన చోటు చేసుకుంది. కరెంట్ వైర్లు కిందికి ఉండటం వల్ల డీసీఎం షార్ట్ సర్క్యూట్ కావడంతో ప్రమాదం జరిగింది. స్థానికులు మంటలు వ్యాపించడాన్ని గమనించి వెంటనే ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు సమాచారం అందించారు. ఫైర్ ఇంజిన్ సహాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో మంటల ప్రభావంతో డీసీఎంలో ఉన్న లిక్కర్ బాటిల్స్ కొంతవరకు దెబ్బతిన్నాయి. ఇదిలా ఉంటే.. మంటల వల్ల రోడ్డు మీద కొన్ని మద్యం సీసాలు పడ్డాయి. ఇది చూసిన పబ్లిక్ అందిన కాడికల్లా రోడ్డు మీద పడ్డ సీసాలను సేకరించారు. పలువురు స్థానికులు ఆ సీసాలను ఎత్తుకెళ్లారు. స్థానిక పోలీసులు ఈ ఘటనపై సమాచారాన్ని సేకరిస్తూ మద్యం నిల్వ, విద్యుత్ సేఫ్టీ అంశాలను పరిశీలిస్తున్నారు. అంతేకాకుండా షార్ట్ సర్క్యూట్ కారణాలను గుర్తించడానికి ఫైర్ డిపార్ట్‌మెంట్ దర్యాప్తు కొనసాగిస్తోంది.



